విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | 8పేజీలు

బాలికలకు చదువు

ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి

మహాత్మా జ్యోతిబా పూలే

– జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే గారు ని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.గురువారం ఉదయం జిల్లా బిసి కార్పొరేషన్ ఈ డి. శ్రీదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి మహత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా పట్టణంలోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహత్మా జ్యోతిబా పూలే విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసర మని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే ని తెలిపారు. మహాత్మ జ్యోతి బా పూలే గారు 21 సంవత్సరాల వయసులో అట్టడుగు వర్గాల బాలికల చదువు కోసం 1848 సంవత్సరం లో మొదటి సారిగా బాలికలకు పాఠశా లను ప్రారంభించడం జరిగిందన్నారు. చదువుతో నే మహిళలు ఆర్థికం గాను అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని ,ఆరో జుల్లో బాలికలకు చదువు నేర్పడానికి ఉపాద్యాయులు దొరకడం చాలా కష్టమ య్యింది.అందువల్ల ముం దుగా భార్యకు చదువు నేర్పించారు. సావిత్రిభాయ్ ని ఉపాధ్యా యురాలుగా నియమించడం జరిగింద న్నారు. ఆయన ఆలోచనల ప్రభావంతో విద్య, వ్యవసాయం,కులవ్యవస్థ, వితంతువులకు చేయూత మహిళల కు విద్య అస్పృశ్యత నివారణ వాటి పై ఎక్కువ ప్రభావం చూపిందన్నారు. దేశం ప్రగతి పథంలో పురోగమించాలంటే అన్నింటికంటే ముఖ్యం చదువుని ఒక నిర్ణయించారు. తన కోసం జీవించడం కంటే సమాజం కోసం,దేశం కోసం జీవితాన్ని అంకితం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను

2

ఔను....వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..?!

- ఒకరు ప్రభుత్వ సలహాదారు మరొకరు డిప్యూటీ సిఎం

- పెనుమూరు వైకాపా ప్రచారంలో జోష్

పార్టీ అధిష్టానం చొరవతో కుదిరిన సయోధ్య - అయోమయంలో అనుచరగణం

విశాలాంధ్ర–వెదురుకుప్పం: మొన్నటిదాకా నువ్వెంత అంటే నువ్వెంత అంటూ కయ్యానికి కాలుదువ్వుకున్న పెద్దలు చేతులు కలిపారు. ఔను..వాళ్లిద్దరూ ఒక్కట య్యారు.రాష్ట్ర స్థాయిలో కీలకమైన పదవుల్లో ఉన్న ఇద్దరు పెద్దల మధ్య సై అంటే సై అన్న చందంగా సాగిన వైరం వైకాపా అధిష్టానం చొరవతో చేతులు కలిపి ఎన్నికల వేళ సంబరాలు చేసుకున్న పరిస్థితి. వారిద్దరి పంచన ఉండి వైరి వర్గాలుగా ఒకరిపైఒకరు దుమ్మెత్తి పోసుకున్న అనుచరగణం కొందరు సినిమా ఫందాలో అసహనం చెందుతు న్నట్లు తెలిసింది. ఇదంతా ఎవరబ్బా అనుకుంటు న్నారా... అదేనండీ.. జిడినెల్లూరు నియోజకవర్గ పరిధి లోని పెనుమూరు మండలానికి చెందిన మాజీ ఎంపీ, ప్రభుత్వ ఎన్నారై సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి మధ్య సుమారు ఏడాదిన్నరగా ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భస్మం అయ్యే చందంగా వైరం సాగిం ది.వీరి ఇరువురి అనుచరులు ప్రెస్ మీట్ లు,సోషల్ మీడియా వేదికగా సై అంటే సై అని కాలుదువ్వుకు న్నారు.అప్పట్లో బహి రంగ సభలు కూడా పెనుమూ రులో నిర్వహించారు.పార్టీ సీనియర్లు చాలా సార్లు వీరిద్దరికి సయోధ్య కుదుర్చడానికి ప్రయత్నాలు చేసినా తగ్గేదేలే అంటూ ఇంతకాలం సాగింది.అయితే సార్వత్రి క ఎన్నికలు రానేవచ్చాయి.డిప్యూటీ సిఎం నారాయణ స్వామికి జిడినెల్లూరు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వ కూడదని జిల్లాలో మంత్రులతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కూడా జ్ఞానేంద్ర రెడ్డి వర్గం ఫిర్యాదు చేసింది అందరికీ తెలిసిందే. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి చాలా కాలంగా తన కుమార్తె కృపాలక్ష్మికి జిడినెల్లూరు ఎమ్మెల్యే టికెట్ కేటా యించా లని అధిష్టానానికి ప్రతిపాదన పెట్టారు. ఎట్టికేలకు డిప్యూటి సీఎం అభ్యర్థన ఫలించి ఆయన కుమార్తె కు జగన్మోహన్ రెడ్డి టికెట్ కేటాయిం చారు. దీంతో ఎన్నికల షెడ్యూలు కూడా విడుదల అయిన నేపథ్యంలో ఎన్నిక ప్రచారం జోరందుకుంది .ఈ నేపథ్యంలో డిప్యూటీ సిఎం, ప్రభుత్వ ఎన్నారై సలహా దారు మధ్య సయోధ్య కుదుర్చడానికి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి రంగంలోకి దిగి చర్చలు సఫ లం చేశారు. దీంతో నియోజకవర్గ వైకాపాలో వర్గ విభే దాలులకు బ్రేక్‌పడిందనిచెప్పొచ్చు.అయితే ఇంకా వీరి ద్దరి అనుచరులుగా ఉన్న కొందరు కార్యకర్తలు, నాయ కులు తమదారేటు అని అయోమయంలో నీళ్ళునము లుతున్నట్లు ఆపార్టీనేతలు చెబుతుండడం కొస మెరుపు .ఏది ఏమైనా రాష్ట్ర స్థాయిలో కీలకమైన పదవుల్లో ఉన్న వీరిద్దరూ వైరానికి చెక్ పెట్టడం తో వైకాపా లో కొత్త జోష్‌లతో పెనుమూరు కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం నారా యణ స్వామి మాట్లా డుతూ పార్టీ ఒక కుటుంబం లాంటిదని చిన్న చిన్న మనస్పర్థలు సహజమే అన్నారు .ఇక నుంచి కలసిమెలసి పనిచేసి జగన్ మోహన్ రెడ్డిని 2024లో మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా

2లో

భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, విప్లవ కారుడు

జ్యోతిరావు పూలే

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ముందుగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ ఈరోజు దేశంలో అన్ని రాజకీయ పార్టీలు జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారు. కానీ మహాత్మ జ్యోతిరావు పూలే ఏదైతే భారతదేశం లో ఉండకూడదని కోరుకున్నాడు అవన్నీ ఈరోజు కొనసాగు తున్నాయి. మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నారు, మతం, కులం, అని చెప్పుకుంటూ కులమాతాలను రెచ్చగొట్టి కాలం గడుపుకోవాలని చూస్తున్నా రు. ఈ 2014 సంవత్సరం ఏప్రిల్ నెలలో మహనీయుల పుట్టినరోజులతో కలిపి ముస్లిములకు రంజాన్ పండగ కూడా వచ్చింది, చాలా సంతోషదాయకముగా ఉంది ఈరోజు ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకుం టున్నారు, వాళ్లకి ముందుగా సిపిఐ తరఫున రంజాన్ శు భాకాంక్షలు తెలియజేస్తున్నాము, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహాత్మ జ్యోతిరావు పూలే నిరం తరం హేతుబద్ధంగా ఆలోచించి భారతదేశంలో

2

ముక్కంటి సేవలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

వివరాలు 7లో

- ఓవైపు వేడి సెగలు.... మరోవైపు ఉక్కపోతులు
- కుప్పకూ లుతున్న వృద్ధులు పిల్లలు
- నియంత్ర చర్యలు ఎక్కడ..,?
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- వడదెబ్బలతో ప్రైవేట్ హాస్పిటల్ కు పరుగులు
- మూగజీవుల గతి అంతే

2లో

భానుడు వీర ప్రతాపం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: అధికారం అండగా ఉంటే ఏం చేసినా అడిగే వారే ఉండరు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఇదే జరుగుతోంది.

2లో

ముక్కంటికే ఎగనామం

చివరి గ్రేడ్ టెంకాయలు సరఫరా - పూజా సామాగ్రిలోనూ కోత

ఔను....వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..?!

(మొదటి పేజీ తరువాయి) పనిచేస్తామన్నారు. ఈసారి జిడినెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న తమ కుమార్తె కృపాలక్ష్మి ని కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి,బోడి రెడ్డి నారాయణ రెడ్డి,విజయకుమార్ రెడ్డి, హేమలత,దొరస్వామి యాదవ్,అమరనాథ్ యాదవ్, దూది మోహన్, మధురెడ్డి, లోకేష్ రెడ్డి,చక్రవర్తి నాయుడు.సుధాకర్ నాయుడు,యశోధమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే

(మొదటి పేజీ తరువాయి) స్ఫూర్తి గా తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పని చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో బీసీలకు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలే గారిని తెలిపారు. 2024 మే 13 న జరగనున్న ఎన్నికల లో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనే యువత కులాలు, మతాలు,పార్టీలు చూడకుండా,ప్రభోవాలికి లొంగకుండా బా ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవల న్నారు.గతంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతుందని, ఈ సారి ఓటింగ్ శాతాన్ని 90 శాతం పెంచేందుకు అందరు ఓటు హక్కును వినియోగించుకోవలన్నారుఅంతకు ముందు పట్టణంలోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఈ డి శ్రీదేవి,సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది,డివియంసి సభ్యులు రాజ్ కుమార్, మరియు దళిత సంఘాల నాయకులు మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

విప్లవ కారుడు జ్యోతిరావు పూలే

(మొదటి పేజీ తరువాయి) నిరంతరం బ్రాహ్మణ వాదం మీద మతోన్మాదం మీద తిరుగుబాటుబావుట ఎగరవేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, ఒకసారి మనము ఆయన రచనలు గులాం గిరి, చర్నాకోల్, ఈరెండు పుస్తకాలను మనం అధ్యయనం చేస్తే ఆయన మతోన్మాదం మీద కుల వ్యవస్థ మీద ఎంత ఆవేదన చెందాడో మనకు అర్థం అవుతుంది.ప్రతినిత్యం సమాజ సేవకుడుగా భారతదేశంలో కుల మతాలకతీతంగా స్త్రీలు చదువుకోవాలన్నాడు, అందుకనే మహాత్మ జ్యోతిరావు గారు సతీమణి, సావిత్రిబాయి పూలేకి విద్య నేర్పించి, మహిళలకు విద్య అభ్యసించాలని మహిళలు చదువుకుంటే దేశం బాగుంటుందని కలలు కన్నా గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలేఅని ఆయన అన్నారు. అదే కాకుండా దేశములో అంటరానితనం మీద నిరంతరం పోరాటం చేసి ఇంటి నుంచి వెలివేయబడి కూడా మక్కువను ధైర్యంతో అనేక సంస్కరణ ప్రవేశపెట్టిన గొప్ప సంస్కర్త అని ఆయన అని కొనియాడారు. ఈనాడు భారతదేశంలో ఎన్నికలు వస్తున్నవేళ బిజెపి బహుటంగానే భారత రాజ్యాంగాన్ని మారుస్తాం మనధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెడతాం అని చెప్పి బహిరంగ ప్రకటన చేస్తుంది,కాబట్టి అటువంటి అటువంటి మతోన్మాద పార్టీలను ఎండగట్టి సెక్యులరిజం కోరుకునే పార్టీలనే గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్య, ఏఐయుటిసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, అభ్యుదయ వేదిక జిల్లా కన్వీనర్ రిటైర్డ్ టీచర్ గురవయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు పద్మావరెడ్డి, ఆటో యూనియన్ మహిళా నాయకురాలు ప్రమీల, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైకిలెక్కిన రెండువేల కుటుంబాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెం గ్రామంలో వైసీపీ నాయకులు పిట్టి నాగరాజు ఆధ్వర్యంలో రెండువేల కుటుంబాలు మూకుమ్మడిగా వైసీపీని వీడి సైకిలెక్కారు. అంతకుముందు నిర్వహించిన రోడ్ షోలో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా చవటపాలెం ప్రజలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 150 పింఛన్ల నుండి 960 పింఛన్లకు పెంచిన ఘనత టీడీపీదేనన్నారు. మంచి మనిషి, గూడూరు అభివృద్ధి ప్రదాత కనుమూరు హరిచంద్రారెడ్డి ఈ ప్రాంతంలో మండు వేసవిలో సొంత నిధులతో ట్యాంకర్లతో నీటిని అందించారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి వైసీపీ విధానాలు నచ్చక టీడీపీలో చేరారన్నారు. దశల వారీగా మద్యపాన నిషేధం అని వాగ్దానం చేసిన జగన్ దశల వారీగా మద్యం వ్యాపారాన్ని పెంచి 30 వేల మందిని పొట్టన పెట్టుకున్నారని, మూడు లక్షల మంది వివిధ వ్యాధులతో ఆస్పత్రుల పాలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వైసీపీ నాయకులు పిట్టి నాగరాజుకు కండువా కప్పి టీడీపీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, చవటపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో టీడిపి నుంచి వైసిపి లోకి చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని మొరం గ్రామ పంచాయతీ చిన్నపేట కురప్పల్లి నుండి ఎమ్మెల్యే వెంకటే గౌడ సమక్షంలో తెలుగు దేశం పార్టీ నుండి టీడీపీ భూత్ కమిటీ మెంబర్ సుందర రాజు, నట రాజు, గోవింద రాజు, నవీన్, రాము, సుబ్రహ్మణ్యం తదితరులు సీఎం వైయస్ జగనన్న గారి పట్ల ఆకర్షితులైన నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజిక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని కోరారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి, దయానంద గౌడు,రాజేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భానుడు వీర ప్రతాపం

విశాలాంధ్ర - దొరవారిసత్రం : భానుడు దెబ్బకు ఎవరైనా కుప్ప కూలాల్సిందే. ఒకసారి గా భానుడు కళ్ళు ఎర్ర చేయడంతో ఓవైపు ప్రజలు మరోవైపు మూగజీవులు వడదెబ్బ సెగలకు ఎక్కడపడితే అక్కడ కుప్పకూలిపోతున్నారు. మార్చి ప్రారంభం నుంచే ఎండ ఉష్ణోగ్రత అధికంగా ఉండడంతో స్థానిక ప్రజలు ఎండ సెగలకు తట్టుకోలేకపోతున్నారు. రెక్క ఆడనిదే డొక్క నిండని కుటుంబాలు పగలు రాత్రి తేడా లేకుండా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మార్చి ఏప్రిల్ ప్రారంభంలోనే 35 నుండి 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో దీనికి తోడు వేడి సెగలు ఉక్క పోతలకు ప్రజలు అలమటిస్తున్నారు. ఉదయం 9 నుండి భానుడు సెగలకు గ్రామాల్లోని వృద్ధులు, పిల్లలు మూగజీవాలు వడదెబ్బలు తగిలి మృత్యువాత పడుతున్నారు. మరికొందరు వడదెబ్బలకు సోకి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అయితే అధికారం మాత్రం నెమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం గ్రామాల్లో ప్రజలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ప్రతి గ్రామంలో వడదెబ్బలు తగలకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలి. కానీ ఎక్కడ కూడా అధికారులు పట్టించుకోవడంతో భానుడు దెబ్బకి ప్రజలు వణుకుతున్నారు. మూగజీవుల పరిస్థితి అయితే ఇంకా అంతే చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం అ ప్రాంతంలో ఈ ఎండలకు గుంటలు కాలువలు వాగులు ఉన్న నీరు ఎండిపోవడంతో దాహార్తిని తీర్చుటకు మూగజీవులు అలమటిస్తున్నాయి. దీనికి తోడు తీవ్రమైన సెగలకు మూగజీవులు కూడా తట్టుకోలేక అక్కడక్కడ మృత్యువాత పడుతున్నాయి. ముఖ్యంగా జింకలు, దుప్పులు, అటవీ పందులు, ఆవులు ,గేదెలు తదితర జంతువులు కూడా ఈ ఎండలకు తీవ్రతకి గిలగిల కొట్టుకుంటున్నాయి. దొరవారి సత్రం మండల పరిధిలోని పూల తోట, నెల బల్లి, సూరవు అగ్రహారం,కల్లూరు, తదితర గ్రామాల సమీపంలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ దగ్గర ఉన్న గ్రామాల్లోకి మూగజీవులు దాహార్తిని తీర్చుటకు వచ్చి కుక్కలు దాడిలో మృతి చెందుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. అటవీ ప్రాంతాల్లో అక్కడక్కడ నీటి గుంటలో నీరు నింపి మూగజీవుల ప్రాణాలను కాపాడాలని పలువురు అంటున్నారు

ముక్కంటికే ఎగనామం

(మొదటి పేజీ తరువాయి) అధికారం అడ్డం పెట్టుకుని ముక్కంటికే ఎగనామం పెడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే అదనుగా కాంట్రాక్టర్లు నిబంధనలకు నీళ్ల చల్లి దేవుడు సొమ్ము దోచుకుతింటున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు ఖ్యాతిగాంచిన సంగతి తెలిసిందే. ఈ ఆలయంలో రూ.500, రూ.750, రూ.1,500, రూ.2,500, రూ.5వేలు ఇలా ఐదు రకాలు టికెట్లతో రాహు-కేతు పూజలు నిర్వహిస్తారు. టికెట్టు కొనుగోలు చేస్తే ఆలయం వారు రాహు-కేతు పూజా సామాగ్రి సరఫరా చేస్తారు. ఈ పూజా సామాగ్రిలో టెంకాయ, ఎర్రగుడ్డ, నల్లగుడ్డ, ఉద్దులు, ఉలవలు, పూలు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమతో పాటు వెండి నాగనడగలు ఉంటాయి. భక్తులకు సరఫరా చేసే ఈ పూజా సామాగ్రి కాంట్రాక్టర్లు సరఫరా చేస్తారు. టెండరు నిబంధనలకు లోబడి ఈ పూజా సామాగ్రి సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఈ పూజా సామాగ్రి సరఫరా చేసే కాంట్రాక్టర్లు టెండరు నిబంధనలు పాటించడం లేదు. ఉదాహరణకు రాహు-కేతు పూజలకు సరఫరా చేసే టెంకాయ కొత్తది అయితే 32 సెం.మీ.... పాతది అయితే 28 సెం.మీ. పరిధి ఉండాలి. ఇంతకు తక్కువ పరిమాణం ఉంటే ఆ టెంకాయలను ఆలయం వారు స్వీకరించరాదు. ప్రస్తుతం టెండరుదారుడు సరఫరా చేస్తున్న టెంకాయలు సగటున 20సెం.మీ. కూడా ఉండటం లేదు. టెండరు దారుడు తన స్వలాభం కోసం చివరి గ్రేడ్ టెంకాయలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణ బలంగా ఉంది. రాహు-కేతు పూజలకు అందచేసే టెంకాయ సరఫరా టెండరును చిత్తూరు ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టరు దక్కించుకున్నాడు. ఈయనకు ఒక్కో టెంకాయ ఆలయం వారు రూ.15.06ల వంతున చెల్లిస్తున్నారు. చివరి గ్రేడ్ టెంకాయ హోల్ సేల్ లో రూ.10కి మించి ధర పలకదు. అంటే కాంట్రాక్టరుకు ఒక్కో టెంకాయపై సగటున రూ.5 వరకు లాభం వస్తోంది. ముక్కంటి ఆలయంలో రోజుకు సగటున 4వేల వరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు జరుగుతాయి. ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివా రాల్లో ఈ పూజల సంఖ్య మరింత పెరుగుతుంది. ఒక్కో పూజకు ఒక్కో టెంకాయ వంతున రోజుకు నాలుగు వేలకు పైగా టెంకాయలు సరఫరా చేయాలి. అంటే టెండరుదారునికి టెంకాయలపై రోజుకు సగటు ఆదాయం రూ. 20వేలు పైమాటే. అంటే నెలకు రూ. 6లక్షల ఆదాయం దాటుతుంది. నిబంధనల ప్రకారం టెండరుదారుడు మొదటి గ్రేడ్ టెంకాయలు సరఫరా చేయాలి. అయితే ఆలయ అధికారులు ఈయనతో కుమ్మక్కు కావడంతో చివరి గ్రేడ్ టెంకాయలు సరఫరా చేస్తున్నాడు. వీటిని పరిశీలించి తీసుకోవాల్సిన అధికారులు కూడా తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా చేయడం వలన ఆలయ ఆదాయానికి గండి పడుతోంది. పూజా సామాగ్రిలో కూడా...రాహు-కేతు పూజలు చేసుకునే భక్తులకు ఇచ్చే పూజా సామాగ్రిలో కూడా టెండరు దారులు కోత విధిస్తున్నారు. గతంలో పసుపు, కుంకుమ 50గ్రాములు వరకు ఇచ్చే వారు. ఇపుడు పసుపు, కుంకుమ 20 గ్రాములకు మించి ఇవ్వడం లేదనే ఆరోపణ ఉంది. అదేవిధంగా ఒక్కో భక్తునికి రెండు నిమ్మకాయలు ఇవ్వాలి. ఇవి కూడా పరిమాణం తగ్గించి ఇస్తున్నారు. ఎర్రగుడ్డ, నల్లగుడ్డ కూడా నాసిరకం సరఫరా చేస్తున్నారనే విమర్శ ఉంది. ఇక పూలు గతంలో 200 గ్రాముల వరకు ఇచ్చే వారు. ప్రస్తుతం వంద గ్రాములు కూడా ఉండటం లేదు. ఇక ఉద్దులు, ఉలవలు పరిమాణం కూడా తగ్గించేశారు. ఉద్దులు, ఉలవలు, నిమ్మకాయలు గ్రేడింగ్ చేస్తున్నా రనే ఆరోపణ బలంగా ఉంది. కాంట్రాక్టర్ల లబ్ది కోసమే ఆలయ అధికా రులు ఇలా చేస్తున్నారనే అభియోగం ఉంది. ఆలయ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి రాహు-కేతు పూజల్లో పూజా సామాగ్రి పరిమాణం తగ్గకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-ఏర్పేడు: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. ఏర్పేడు మండలం గోవిందవరం, సీతారాంపేట గ్రామాల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం కోసం సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాగా బీజేపీ నేతలు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

తాల్వాయిపాడులో బిసి ఐక్యవేదిక

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని తాల్వాయిపాడు గ్రామమునందు గురువారం గంగా బత్తిన శ్రీనివాసులు, రామకృష్ణయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బీసీ ఐక్య వేదిక కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి , మండల ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి రెడ్డి మాట్లాడుచూ రాష్ట్ర అభివృద్ధికి, మహిళల అభివృద్ధికి, బిసి, ఎస్సీ ,ఎస్టీ ల అభివృద్ధికి ప్రధాన సూత్రధారి చంద్రబాబు నాయుడు అని, మహిళలకు పురుషులతో సమానంగా సమాన హక్కులను కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, మరలా రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే మనమందరము కలిసికట్టుగా చంద్రబాబు నాయుడు బలపరిచిన నిలవల విజయశ్రీ కి సైకిల్ గుర్తుపై, మరియు పుష్పం గుర్తుపై ఓటు వేసి మన అభ్యర్థులు ఇటు అసెంబ్లీకి అటు పార్లమెంటుకు వెళ్లే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధు నాయుడు, బాలయ్య, జి. భాస్కరయ్య, కే వెంకటాచలపతి, కిలారి గోపి, బి సుబ్బయ్య, పేరం రమేష్ నాయుడు, యుగంధర్, ప్రసాద్ నాయుడు , కందమూడి శివకుమార్, మారాబత్తిన గురవయ్య, వెంకటసుబ్బయ్య, బాలరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఏప్రిల్ 12న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 12వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఏప్రిల్ 12న తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలు పుతారు. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగ నుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్ర మాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.

PUBLIC LEGAL NOTICE

TO WHOM SO EVER IT MAY CONCERN

This is to Proclaim that our client K. Sankar Reddy S/o late K. Gangi Reddy resident of D.No.11-158/1 Gollavani Gunta, T.N.Palem, Tirupati, has lost a Demand Promissory Note in his possession. The Demand Promissory Note is duly stamped and signed by one M.S.P. Kalai Selvan. The Demand Promissory note is blank and yet to be filled up by Our client and when our client was travelling from Auto Nagar to Renigunta keeping the said promissory note in his shirt pocket, the same was lost unnoticed. Inspite of our clients hectic search efforts, the promissory note was not traced. The said Promissory note being a negotiable instrument, our client was under legal obligation to issue a public notice proclaiming the loss of Promissory Note. A complaint is being lodged before the Jurisdiction Police station regarding the above issue. This is to call upon on behalf of our client that anyone attempting to use the said promissory note illegally against M.S.P. Kalai Selvan will be considered to have stolen / misappropriated the said Promissory note and proper legal action will be initiated.

P. SRINIVASA NAGARAJ DEVAR, B.L.,
DINTAKURTHY SRIKANTH, B.L.,
ADVOCATES 201, Sneha Apartments, Shanti Nagar, Khadi Colony, Tirupati.
Ph: 85238 50095

అభివృద్ధికి ఓటెయ్యండి

– ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : అభివృద్ధికి ఓటేయాలని ప్రజలను తెలుగుదేశం... బిజేపీ బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అభివృద్ధి గాడి తప్పిందని ఆయన చెప్పారు. స్థానిక ఎస్వీఎస్ కాలేజీ గ్రౌండ్, బాబు జగజ్జీవన్ రామ్ పార్కులలో వాకర్స్ తో కలిసి ఆ ఆరణి శ్రీనివాసులు నడిచారు. వాకర్స్ తో ముచ్చటిస్తూ తనను గెలిపించాలని కోరారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని జనసేన కు కేటాయించారని కాబట్టి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల పాలనలో తిరుపతి కి ఒక్కరూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఒక్కరూపాయి కూడా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీసుకురాలేదని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలో , రాష్ట్రంలో ఏర్పడటం ఖాయమని ఆరణి శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను బలపరిచి తనను గెలిపిస్తే తిరుపతిని కేంద్ర...రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు సాయం

విశాలాంధ్ర–తొట్టంబేడు: పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకుని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడు మండలం బీడీ కాలనీ, ఈదులగుంటలో నివాసం ఉండే సుమారు 70 కుటుంబాల ముస్లింలకు చికెన్, గుడ్లు, సేమియా, చక్కెర, నెయ్యి, చికెన్ మసాలా, బిరియాని మసాలాలు, పండ్లు వంటి సరుకులు అందజేశారు. ముస్లింలు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి యేటా కలవగుంట భరత్ రెడ్డి రంజాన్ పండుగ రోజున తమను ఆదుకుంటున్నాడని ఈ సందర్భంగా బీడీకాలనీ, ఈదులగుంట ముస్లింలు తెలియజేశారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కలవగుంట భరత్ రెడ్డి, ఆయన కుటుంబం చల్లగా ఉండాలని అల్లాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మెహర్, ధన, ఎన్సీఆర్సీ రాష్ట్ర కో–ఆర్డినేటరు బాలాజీరెడ్డి, వంశీ, మునిరెడ్డి, లితేష్, మోతీష్, రవి, శ్రావణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దాం

–వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర –శ్రీకాళహస్తి: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను గురువారం శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిమహాత్మా జ్యోతిరావు పూలేను ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే రాజ్యాధికారం దక్కాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల వారు బీసీలకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవడానికి బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో చోరీ

విశాలాంధ్ర –తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెలో గల సాయిబాబా ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో ఆలయ తలుపులు పగులగొట్టి అందులోని హుండీ తీసుకెళ్లారు. హుండీని కొంచెం దూరం తీసుకెళ్లి పగుల గొట్టి అందులో భక్తులు వేసిన కానుకలను తస్కరించారు. ఈ ఘటనపై స్థానికులు తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయిబాబా ఆలయంలో చోరీకి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

“జ్యోతిరావు పూలే” గొప్ప భారతీయ సామాజిక సంస్కర్త

ఘనంగా పూలే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – చంద్రగిరి: జ్యోతిరావు పూలే గొప్ప భారతీయ సామాజిక సంస్కర్త అని బిసి సంఘాల నాయకులు అన్నారు. జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పులే ఏప్రిల్ పదకొండు 1827 జన్మించినప్పటికీ ప్రత్యేక ఆయన జన్మదినాన్ని దేశమంతటా ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని భార్య సావిత్రిబాయి ఫూలే తో కలసి దేశంలో మొదటి సారిగా మహిళా విద్యకు మార్గదర్శకాలు రూపొందించి మహిళలకు మరియు తక్కువ కుల ప్రజలకు విద్యను అందించారని తెలిపారు. బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించినట్లు తెలిపారు. అందరికి విద్య యొక్క ఆవశ్యకతను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే అని కొనయాడారు. జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లో సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారు. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కునవి మహాత్మ పూలే ముఖ్య రచనలు. సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిభాయి ని పాఠశాలకు పంపారు. 1848 ఆగస్టులో బాలికలకు మొదటి పాఠశాల స్థాపించారు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించారు. 12 గంటల పనిదినం, ఆదివారం సెలవుకై ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పి పోరాటాలు చేశారు. ఫూలేకి కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్య వాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన ఉంది. మద్యపానాన్ని వ్యతిరేకించి ప్రభుత్వానికి లేఖలు వ్రాసారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను ఫూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించారు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించి అంటరానితనంపై ఉద్యమించారు. కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. దీనబంధు' వారపత్రిక ద్వారా రెట్కతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవారు. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి పూలేకి 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట ముని, రావూరి చంద్రశేఖర్, సియం కేశవులు, నరేష్ కుమార్ నాయుడు, ఏనుగుల గోపాల్, చెరుకూరి సత్యనారాయణ, మన్సూర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకం

అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి: “పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం చంద్రగిరి, ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి వినీల్ ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెపారు. అనంతరం పులివర్తి వినీల్ మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందు తారని తెలిపారు. ఆ అల్లా దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సునీల్‌తో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దాతృత్వానికి ప్రతీక రంజాన్

– శ్రీకాళహస్తిలో ఘనంగా వేడుకలు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: సామరస్యానికి... సుహృద్భావానికి... సర్వమానవ సమానత్వానికి... కరుణకు... త్యాగానికి... దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని పలువురు పెద్దలు అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఈదులగుంట, ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న ఈద్గాలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ సర్వమానవ సమానత్వానికి పాటు పడాలని... దాన గుణం, కరుణ కలిగి ఉండాలని కోరుకున్నారు. ఇక శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో పాటు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు కూడా ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసు కున్నారు. ఈద్గాలలో ప్రార్థనల అనంతరం పలువురు ముస్లింలు పేదలకు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రంజాన్ ప్రార్థనలో శ్రీకాళహస్తికి చెందిన పలువురు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన

యంగ్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

సైకిల్ ఎక్కిన మరి కొందరు వైసీపీ నేతలు

గెలుపు లాంఛనమే అంటున్న క్యాడర్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఫుల్ జోష్ లో ఉంది. నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, యంగ్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాయునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు భారీ అనుచర వర్గం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతి రూరల్ మండలం, పెరుమాళ్లపల్లెకు చెందిన డాలర్స్ దివాకర్ రెడ్డి గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేశారు. ఆ తర్వాత పార్టీలకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో అధిక ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో మంచి పట్టున్న నేతగా ఎదిగారు. ఇందులో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రబాబు నాయడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా డాలర్స్ దివాకర్ రెడ్డి చేరికతో చంద్రగిరి నియోజక వర్గం లో టీడీపీ మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆయనతో పాటు చంద్రగిరి నియోజకవర్గం కు చెందిన వైసీపీ నేతలు చిన్ని, దుర్వాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ సోదరుడు ఢీల్లి, బాల శంకర్, చంద్ర, గాదెంకి గురుమూర్తి, ప్రవీణ్ రెడ్డి, మధు, రంజిత రెడ్డి, వెంకటేష్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలుతెలిపారు. పులివర్తి నాని ని భారీ మెజారిటీతో గెలుపుకు కృషిచేయాలని చంద్రబాబు నాయుడు కోరారు.

వైఎస్ఆర్సీపీలోకి వలసల జోరు

ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జై కొట్టిన వైనం
పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మండలంలో వైఎస్ఆర్సీపీకి రోజు రోజుకు బలం మరింత పెరుగుతోంది. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మద్దతు పలికేందుకు టీడీపీ నుంచి తరలివచ్చే వలసల జోరు ఊపందుకుంది. గురువారం మండలంలోని కేకే పురం పంచాయతీ పరిధిలోని 9 కుటుంబాలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. వారంతా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జై కొట్టారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ వేడుకకు తుమ్మలగుంట ఎమ్మెల్యే నివాసం వేదికైంది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కేకే పురం పంచాయతీ కుటుంబాలకు ఇరువురు అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత ఒక్క వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ ఫలాలు మాత్రమే కాకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తి గతంగా ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రజా సేవకై సంకల్పించారని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తానని స్పష్టం చేశారు. జన రంజక పాలన అందించే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం గా చేసుకునేందుకు మనమందరం కలసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. చంద్రగిరి నుంచి నన్ను అఖండ మెజారిటీ తో గెలిపించి ఈ స్థానాన్ని సీఎం జగన్ కు కానుకగా అందిద్దామని కోరారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన తొమ్మిది కుటుంబాల సభ్యుల్లో దేశయ్య, సుబ్రహ్మణ్యం, గంగయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మీదేవి, శ్యామల, దాక్షాయిని, సుభాషిని, చలపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా మహిళా ఉపాధ్య క్షురాలు జ్యోతి,పార్టీనాయకులు జానకిరాముడు, పూర్ణ, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని 13వ వార్డ్, శివాలయం వీధీ, పాత కాసిపేటల నందు ఇంటింటి ఎన్నికల ప్రచారం కొనసాగించిన మాజీ శాసనసభ్యులు కురు గొండ్ల రామకృష్ణ పట్టణంలో ప్రతివీధి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ తెలుగుదేశానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు పట్టణంలోని అన్ని వార్డులు చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నాయని కనీసం పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వ హించుట కూడా మున్సిపాలిటీలో నిధులు లేకపోవడంతో అధ్వానంగా తయారం యిందని ప్రజల కష్టాలు తీరాలంటే అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే జరుగుతుందని తెలిపారు మరియు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు.

టీడీపీలో చేరిన వాలంటీర్లు

విశాలాంధ్ర - బాలాయపల్లి : బాలాయపల్లి మండల కేంద్రం లో టీడీపీ మండల అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని కురుగొండ్ల లక్ష్మీ సాయి ప్రియ సమక్షంలో గురువారం యాచవరం వై సీ పీ నాయకులు తాళ్ళూరు సుబ్రహ్మణ్యం,లెక్కల రాజీవ్ కృష్ణ , వాలంటీర్లు తాళ్లూరు ఉమ, లెక్కల సుజన, చింతల శివ సంధ్య లు తమ పదవులకు రాజీనామా చేసి తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు.ఈ కార్యక్రమంలో బాలాయపల్లి క్లస్టర్ ఇంచార్జీ రాయి సత్యం నాయుడు , గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్ నాయుడు , బూతు కన్వీనర్ బొల్లినేని వెంకట కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారా మిలటరీ కవాతు

విశాలాంధ్ర - వి.కోట: మండలంలోని పలు గ్రామాల్లో పారా మిలటరీ బలగాలతో పాటు స్థానిక పోలీసులు కలసి కవాతు నిర్వహించారు. వచ్చే నెలలో జరగనున్న సాధారణ, సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్న స్థానిక అర్బన్ సిఐ లింగప్ప ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకునేందు. ముందుకు రావాలని కోరారు.

వి. కోటలో ఘనంగా రంజాన్

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జామియా మసీదు నుంచి ముతవల్లి సలాం సాహెబ్ వెంట రాగ ర్యాలీ గా బయలుదేరిన ముస్లిం సోదరుల బృదం స్థానిక లతీఫ్ సాబ్ తోటలోని ఈద్గా వద్ద కుచేరుకున్నారు. అనంతరం ఇమామ్ నిజాముద్దీన్ సామూహిక నమాజు లు చేయించగా మౌలానా అబ్దుల్ ఖయ్యూం ఉపన్యాసం అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చంద్రగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: పవిత్ర రంజాన్ పండగను ముస్లింలు చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు. చంద్రగిరి సమీపంలోని రెడ్డివారిపల్లి రహదారిలో గల ఈద్గా మైదానం చేరుకున్న తుడా ఛైర్మెన్, వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకుముందు ముస్లింలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.. షాల్, టోపీతో సత్కరించారు. ముస్లిం సోదరులతో పరస్పరం ఆలింగనం చేసుకుని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారికి రంజాన్ పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరినీ చేతిలో చేయి వేసి పేరు పేరున ఆత్మీయంగా పలకరించారు. ముస్లింలు కూడా ఆప్యాయతను కనబరిచారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ మానవాళికి క్రమశిక్షణ, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగ రంజాన్ అని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం భిన్న మతాలకు, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉందన్నారు. హిందువులు, ముస్లింలు సోదర భావంతో మెలుగుతామని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా రంజాన్ వేడుకల్లో కలిసి మెలసి పాల్గొంటామని తెలియజేశారు. సీఎం జగనన్న ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరిలో రూ.1.66 కోట్లతో షాదీ మహల్ నిర్మాణం శరవేగంగా సాగుతుందన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రగిరిలోని 16 వేల ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏటా రంజాన్ కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సారి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాధ్యం కాలేదన్నారు. అలాగే 75 మసీదుల్లోని మత గురువులకు తగిన గౌరవం ఇచ్చామన్నారు. ముస్లింలకు ఏ అవసరమొచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే తమ బతుకులకు భరోసాగా ఉంటుందని, ఆయనే సీఎం కావాలని ముస్లింలు ముక్తకంఠంతో కోరారు. 2024 ఎన్నికల్లో సీఎం జగనన్నను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని ముస్లిం పెద్దలు, అన్నదమ్ములు, అక్క చెల్లెలును చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.

మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం పట్టణంలో జమ్మియ మసీద్ నందు రంజాన్ సందర్భంగా గురువారం నమాజ్ చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అలాగే ఎంపీగా ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే గా డాక్టర్ థామస్ ఘనవిజయం సాధించాలని ముస్లిం మైనారిటీ నాయకులు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నౌషద్,మహమ్మద్ అలీ,రహంతుల్లా, నియాజ్, సందని, షాబీర్, నిసారా అహ్మద్,జిలాని భాష,తాజ్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

- విజయశ్రీ

విశాలాంధ్ర- ఓజిలి: టిడిపి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ,బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ శ్రీ తెలియజేశారు గురువారం మండలంలోని గ్రద్ద గుంట పంచాయతీలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని గ్రద్ద గుంట ,కిలి వేలు సెంటర్, పాపి రెడ్డి కండ్రిగ గ్రామాల్లో విజయశ్రీ పర్యటించి ఆమె ప్రజలను కోరారు. అందరూ కలిసికట్టుగా కృషిచేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాల న్నారు. అదేవిధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్ర బాబు నాయుడు పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, మండల టిడిపి అధ్యక్షులు విజయ్ కు మార్ నాయుడు. ఎద్దుల ధనంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి,పార్టీనాయకులు,కార్యకర్తలు,ప్రజలుపాల్గొన్నారు

మన రామన్న మన వెంకటగిరి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి : ఈరోజు 14వ వార్డు నందు వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన ప్రచార కార్యక్రమం బొగ్గుల మిట్ట ఇందిరమ్మ కాలనీలోని పోలేరమ్మ గుడి దగ్గర పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది సదరు ప్రాంతా నాయకులతో పాటు అ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య గారు వారి బృందంతో జరిపిన ప్రచార కార్యక్రమం రామన్న గెలుపుకి నాందిగా మారాలని ఆ ప్రాంత నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు కలిసికట్టుగా ఇంటింట ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో ఆరి శంకరయ్య మాట్లాడుతూ వెంకటగిరి జననేత జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా గుర్తు చేస్తూ మన వెంకటగిరి శాశ్వత అభివృద్ధికి ఒక నేదురుమల్లి కుటుంబంతోనే సాధ్యమని అందరం కలిసి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని మన ప్రాంత విద్యాభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కాలేజ్ మరియు నర్సింగ్ కోర్సు కు సంబంధించిన కాలేజీలు మన ఊర్లోనే ఏర్పాటు చేసుకునే విధంగా మన ప్రాంతంలో పాలిటెక్నిక్ సంబంధించిన విద్యలు మరియు నర్సింగ్ కోర్సు కు సంబంధించిన చదువులు చదువుకోవడానికి బయట వాళ్లకు వెళ్లి చదువుకొని మన ప్రాంత పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి అలాంటి శాశ్వత విద్యాభివృద్ధి కళాశాలలను వెంకటగిరిలో ఏర్పాటు చేసుకుంటే అది మన బిడ్డల భవిష్యత్తుకు పనికొస్తుందని ఇలాంటి శాశ్వత అభివృద్ధి పనులు నేదురుమల్లి కుటుంబానికి ఒకటే సాధ్యమని ఆనాడు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గారు రాజలక్ష్మి అమ్మ వారి హయాంలో ఏర్పాటు చేసిన ఏపీ ఆర్ ఎస్ స్కూల్ ఏపీఆర్జేసీ స్కూల్ ఇండియన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇలా ఎన్నో విద్యా వ్యవస్థల్లో మార్పులు తీసుకొచ్చారు చెప్పుకోతకి ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులు చేశారు.

అభివృద్ధి కోసం గాలి భానుప్రకాష్ గెలిపించండి

– పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్డీయే పక్ష ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గారిని గెలిపించాలని పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య ఓటర్లను కోరారు పుత్తూరు రూరల్ మండలం గోపాలక్రిష్టాపురంలో నగరి నియోజకవర్గ ఎన్డీయే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తరఫున పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జ్ గంజి మాధవయ్య ఆధ్వర్యంలో ప్రచారంనిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని తెలియజేశారు.సూపర్ సిక్స్ పథకాలు అయిన మహాశక్తి, యువగళం, అన్నదాత వల్ల చేకూరే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు గరినియోజకవర్గంలో గత పదేళ్ల కాలంగా వైసీపీ ఎమ్మెల్యే ఉండడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని.ఈసారి గాలి భానుప్రకాష్ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో తమకంతా ప్రయోజనం చేకూరుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగా కుమార్, బూత్ ఇంఛార్జ్ గంగయ్య, మాజీ సర్పంచ్ హేమావతి జనసేన నాయకుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీవై పార్టీలో చేరిన పలువురు యువకులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని సునందా నిలయంలో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్రా యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని భీమ్ గాని పల్లి పంచాయతీ లోని ఉలవల దిన్నె గ్రామానికి చెందిన దాదాపు 30 మంది యువకులు గురువారం రోజున బిసివై పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారందరికీ రామచంద్రా యాదవ్ పార్టీ కండువా వేసి వారందరిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రా యాదవ్ మాట్లాడుతూ ఉంటుందని యువకులంతా మా పార్టీలో చేరడం జరుగుతున్న దన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ బీసీవై పార్టీ అని ప్రతి ఒక్కరూ మా పార్టీకి అడుగడుగునా మద్దతు తెలుపుతున్నారు అన్నారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని చూసిస్తున్నానన్నారు చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - పాకాల : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గురువారం పాకాల పట్టణంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ,ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం పట్టణంలోని అంబేద్కర్ భవన్ సమీపంలోని పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని అన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని తన భార్య సావిత్రిబాయి పూలే తో కలసి దేశంలో మొదటి సారిగా మహిళలకు విద్యను అందించారని తెలిపారు. అందరికి విద్య యొక్క ఆవశ్యకతను సమర్థించిన మొదటి సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు ,ప్రధాన కార్యదర్శి ఫల్గుణకుమార్, విశ్రాంత తహసీల్దార్ సుధాకరయ్య, దళిత నాయకులు ఆంజనేయులు, జే ఎం ప్రవీణ్ ,కాలప్ప ,ఈశ్వర్ చౌదరి ,రాజయ్య , పాటూరుమోహన్ ,డేవిడ్ సురేష్ , కిరణ్ ,గోపి ,గోకుల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై.వి.రమణయ్య ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప మానవతావాది, సంఘసంస్కర్త అయినటువంటి ఆ మహనుభావుడు జన్మదిన మహోత్సవంను మనమందరం కలిసి జరుపుకోవడం శుభదాయకమని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవల గురించి శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వైవి రమణయ్య ముదిరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి అల్లిపూడి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు ఆకుల గురుమూర్తి, ప్రచార కార్యదర్శి రాయలపేట సుబ్రహ్మణ్యం ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు గుమ్మడి రాజేంద్ర ముదిరాజ్, దయాకర్ ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

– థామస్ కు ఇంటింటా కర్పూర హారతులు పట్టిన మహిళలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వాలని డాక్టర్ థామస్ ఓటర్లు కోరారు. ఆలత్తూరు గ్రామపంచాయతీలో కొత్తూరు, ఆలతూరు, ఈడిగ పల్లి, టీటీకండ్రిగా, సికాయ పట్టెడ తదితర గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ పరంధాం ఆధ్వర్యంలో మేళ తాళాలతో బాణా సంచాలు పేల్చి డాక్టర్ థామస్ కు స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా డాక్టర్ థామస్ కు మహిళలు కర్పూర హారతులు పట్టారు. డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. రానున్న 20 24 ఎన్నికలలో ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు అయితేనే సాధ్యపడుతుందని ప్రజలు అంటున్నారన్నారు. అదేవిధంగా టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ కోసం మొదటి సంతకం చేయడం జరుగుతుందని యువతకు భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థి డాక్టర్ థామస్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జీడీ నెల్లూరు జనసేన ఇన్చార్జి పొన్నా యుగంధర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు రవి ప్రకాష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, పార్టీ అధ్యక్షులు చంగల్ రాయ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ పరంధాం, టిడిపి నాయకులు జనార్దన్ రాజు, మురళీకృష్ణ, మోహన్, ధనగిరి, రూక్కు బాబు , వేలాయుధం, సోమశేఖర్ యాదవ్, చంద్రమౌళి, పొద్దుటూరు రాజా, చంగల్ రాయల్, అన్నమలై, ప్రకాష్, దయానిధి,ప్రసాద్,భాస్కర్, అమ్ములు, జనసేన నాయకులు శోభన్ బాబు, రాఘవ, రూపు శేఖర్, జ్యోతి, సురేష్, బిజెపి నాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో వైసీపీకి షాక్

– టీడీపీలో చేరిన ప్రముఖులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పాకాల మాజీ వైస్ ఎంపీపీ, కాపు సంఘం నాయకుడు బాల శంకర్, గాదంకి మాజీ ఎంపీటీసీ గురుమూర్తి లు ఆ పార్టీని వీడారు. వీరితో పాటు మండలానికి చెందిన దళిత సంక్షేమ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు పున్నాగు చంద్రశేఖర్ గురువారం చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలులో టిడిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సైకిల్ ఎక్కారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం , అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పులివర్తి నాని గెలుపుతోనే చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి గాడిలో పడుతుందని, మే నెల 13 వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కష్టపడి పులివర్తి నానిని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పులివర్తి నాని శుభాకాంక్షలు తెలిపారు.

సమ సమాజ స్థాపనకైకృషి చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - తిరుపతి : జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎస్ టి యు భవన్ తిరుపతి నందు గురువారం జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ అణగారిన కులాల వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అభ్యుదయ వాది జ్యోతిరావు పూలే న న్నారు. స్త్రీ విద్య కై ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పిన మహనుభావుడు, శ్రామిక వర్గానికి రాత్రి పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య ద్వారానే దేశ ప్రగతి ఆధారపడుతుంది అని విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి అని ఆయన సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే ధనంజయ నాయుడు మాట్లాడుతూసామాజిక రుగ్మతలపై పోరాడి మహాత్ముడు అనిపించుకున్న అభ్యుదయ వాది పూలే అని అన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జగన్నాథం, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి రాష్ట్ర, జిల్లా నాయకులు రామాంజనేయులు, వెంకటేశ్వర రెడ్డి, రమణారెడ్డి,దేవేంద్ర పెరిమెడి, గురు ప్రసాద్, రేణుకాదేవి,శైలజ, రమాదేవి, నరసింహులు, పట్టాభి రెడ్డి,రాజశేఖర్ , మురళి,రమేష్ నాయక్, శ్రీనివాసులు,డీకే నాయుడు, రత్నాకర్, జగన్మోహన్ రెడ్డి, తిరుపతి డివిజన్ కన్వీనర్ వాసు, చంద్రగిరి డివిజన్ కన్వీనర్ వెంకటరమణ, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

– మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు సంవత్సరాది సందర్భంగా ఈ ఏడాది ఇటీవల నూతనంగా ఎన్నికైన తిరుపతి,చంద్రగిరి డివిజన్ లకు చెందిన జిల్లా రాష్ట్ర నాయకులకు స్థానిక బైరాగి పట్టెడ లోని ఎస్ టి యు భవన్లో గురువారం ఆత్మీయ సన్మాన సమావేశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, జగన్నాథంల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఉపాధ్యాయుడు ఓటు వేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ. సామాజిక సేవలో ఎస్టియు బృందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే ధనంజయ నాయుడు మాట్లాడుతూ బాధ్యతలు, హక్కులు రెండు కళ్ళుగా భావి ంచి అందరికీ ఆదర్శంగా ఎస్టియు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి మోహన్ రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు వెంకటేశ్వర రెడ్డి రమణారెడ్డి గురు ప్రసాద్ జిల్లా నాయకులు దేవేంద్ర పెరిమిడి,వాసు, వెంకటరమణ మురళి రమేష్ నాయక్,వాసు, నరసింహులు, పట్టాభిరెడ్డి శ్రీనివాసులు, రాజశేఖర్ రాజారాంచంద్ర, రత్నాకర్ రేణుకా దేవి, రమాదేవి శైలజ రిటైర్ టీచర్ శ్రీనివాసులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక బాలాజీ కాలనీలోని ఈద్గా మైదానంలో వైభవంగా రంజాన్ పండుగ సంబరాలు జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత చిల్లీస్ అంజి ఆధ్వర్యంలో 30 రోజుల ఉపవాసం అనంతరం పవిత్ర ప్రార్థనలను ఆచరించిన ముస్లిం సోదరులకు దాదాపు పదివేల మందికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ముస్లిం సోదరులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని చిల్లీస్ అంజి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ సిబ్బంది చిల్లీస్ అంజి శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి కార్యకర్తల అసమ్మతి సెగ

- గందరగోళంలో పార్టీ నాయకులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అందరినీ ఒక తాటిపై నడిపించడానికి కార్యకర్తలతో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశానికి అసమ్మతి సెగ చోటు చేసుకున్నది. మండలంలో తెలుగుదేశం కార్యకర్తలతో గురువారం సిట్టింగ్ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థి కోనేటి ఆదిమూలం మండల కార్యకర్తల నాయకుల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిమూలం కు అసమ్మతి సెగ చోటు చేసుకున్నది. పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు గైర్హాజరు తో వర్గ పోరు బయటపడింది. ఈ సమావేశంలో పార్టీ కోసం శ్రమించిన నాయకులు కార్యకర్తలు మండల నాయకులు సరైనటువంటి సర్దుబాటు చేయలేక సరిదిద్దలేక పోవడంతో చాలామంది హాజరు కాలేకపోయారు, ఏది ఏమైనా సిట్టింగ్ ఎమ్మెల్యే బయట మండలాలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశానికి తీసుకొచ్చినట్లు సమాచారం, ఆదిమూలం కు టిడిపి అభ్యర్థి సీటు కేటాయించడంపై ఆదినుంచి అసమతి సెగలు రేగుతున్నాయి, వారిని బుజ్జగించే పనిలో భాగమే ఈ ఆత్మీయ సమావేశం. మండల స్థాయి ఉమ్మడి కూటమి పార్టీ నాయకులలో జనసేన పార్టీల మధ్య పొత్తు మాట దేవుడెరుగు.. కనీసం సమన్వయం కూడా కుదరడం లేదు. రెండు పార్టీ నాయకులు పైకి పొత్తులు.. లోపల కత్తులు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. శ్రేణులు సైతం ధృతరాష్ట్ర కౌగిలి తరహాలోనే వ్యవహరిస్తున్నాయి. సమన్వయం కోసం నిర్వహిస్తున్న సంయుక్త సమావేశాలు రచ్చరచ్చ అవుతున్నాయి. మండలంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ నాయకులు తో సమన్వయ పర్చుకోవడంలో సమాయత్తంమవుతుంటే రోజురోజుకు అసమతి సెగలు పెరిగిపోతున్నాయి. వీరందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి గెలుపు కోసం కృషి చేయాల్సిన నాయకులలో వర్గపోరు తో శిరో భారం ఉన్నది. ఈ సమావేశంలో స్థానిక నాయకులు తక్కువ ఇతర మండలాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు విషయంపై చర్చినియాంసముగా మారింది. మండల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆదిమూలం కు అప్పుడే ఒకింత బెంగ పట్టుకున్నట్లు సమాచారం. కీలక నేతల మధ్య వర్గ పోర్లు బయటపడటంతో ఓటర్ల పై ఈ ప్రభావం పడనున్నట్లు, పలువురు నాయకులు కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - దొరవారి సత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని వేణుబాక, డివి సత్రం, గొల్లపాలెం, కల్లూరు, అనే పూడి తదితర గ్రామాల్లో ఘనంగా రంజాన్ పర్వదినం వేడుకలను గురువారం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి కులమత భేదాలు లేకుండా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

రంజాన్ వేడుకలలో తెదేపా నాయకులు

విశాలాంధ్ర- గుడిపాల : పవిత్ర రంజాన్ పండుగ ముస్లిం సోదరుల జీవితాలలో వెలుగులు సంతోషాలను నింపాలని టిడిపి పార్టీ సీనియర్ నాయకులు చెన్నకేశవ నాయుడు అన్నారు గురువారం రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని గుర్రాల మిట్టకు చెందిన టిడిపి నాయకులు ఇంతియాజ్ నిర్వహించిన రంజాన్ వేడుకలలో ఆయన అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ముస్లిం సోదరులకు అల్లా వరాలు కురిపించే పండుగని కావున ఈ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు పవిత్రతతో జరుపుకొని అల్లా వరాలు పొందాలని ఆకాంక్షించారు అనంతరం మసీదులో రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇంతియాజ్ మధు నాయుడు బాబు ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

సూళ్లూరుపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని మన్నారు పోలూరు గ్రామం నందు పవిత్ర రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఈద్గా మైదానంలో సూళ్లూరుపేట నియోజకవర్గం ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు . ముస్లిం సోదరులతో ఒకరినొకరు పరస్పరం ఆలింగనం చేసు కుని వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండి మాలిక్, నజీమ్, ఆజాద్, రహీం భాయ్, గౌస్ బాషా, అమీన్ భాయ్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని మసీదులో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురాన్ లోనే భక్తి సందేశాన్ని మత పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మసీదును విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు.

రేణిగుంటలో ఘనంగా పూలే 197వ జయంతి

- పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి : జ్యోతిరావు పూలే గారి197వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ ఏఐటియుసి సిపిఎం సిఐటియు నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందిఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి హరినాథ్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే పుట్టిన ఆరాధ్యుడు,గొప్పమానవతావాది, సంఘ సంస్కర్త,మహాత్మా జ్యోతి రావ్ పూలే గారు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ నేటి యువతకు ఆయన మార్గదర్శి అని అన్నారుమరీ ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ బీహార్ లో చేసిన ఎన్నికల ప్రసంగం సనాతన ధర్మం గురించి ఆయన చెబుతున్న అబద్ధాలను 150 సంవత్సరాల క్రితమే జ్యోతిరావు పూలే అర్థం చేసుకుని చెప్పారు పెళ్లిళ్లకు బ్రాహ్మణులు వద్దు అని అర్థం కాని పదాలతో మంత్రాలు చెప్పడం ఏంటని దండల పెళ్లిళ్లకు ఆయన శ్రీకారం చుట్టారు సూద్ర మహిళలకు మొట్టమొదటిసారి పాఠశాల చెప్పి చదువు ప్రాధాన్యతను గుర్తించి బ్రాహ్మణులకు సమానంగా చదువుకునే హక్కు ఉంది అని పాఠశాల పెట్టి ఆదర్శాలకు శ్రీకారం చుట్టారు ఆదర్శాలు చెప్పటమే కాదు చేసి చూపిన మహానేత జ్యోతిరావు పూలే గారని ఆయన బాటలో మనమందరం పైనించాలని ఆయన నడిచిన బాటను ఆదర్శంగా తీసుకొని రానున్న ఎన్నికలలో బిజెపి దాని మతోన్మాదం ప్రజా వ్యతిరేక విధానాలను కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించడం కోసం అందరం కలిసి పనిచేయాలని అదే మనం జ్యోతిరావు పూలే గారి నిజమైన నివాళి వారు అన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి బి.మోహన్ రెడ్డి ఏ ఐ టి సి మండల అధ్యక్ష కార్యదర్శులు బి రజాక్ వి కార్తీక్ సీనియర్ నాయకులు మురళి సెల్వా మహిళా సంఘం నాయకులు చాంద్ వేదం, ఉమామహేశ్వరి వాణి వసంత జమీల తరుణ్ రెడ్డి సిపిఎం నాయకులు ఈశ్వరమ్మ శీను సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మంత్రి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని తుర్లపల్లి పంచాయతీ మల్లసముద్రం వీరప్పల్లి పంచాయతీలోని మంగపల్లి వీరపల్లి కొత్త వీరప్పల్లిలలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు రంజాన్ పండగను పురస్కరించుకొని మల్ల సముద్రం గ్రామంలోని మైనారిటీ సోదరులను ఆయన కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేయగా ఇంటింటికి వెళ్ళి ఆయన తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్తించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు అనంతరం వీరప్పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రశంగించారు 50 ఏళ్లుగా రాజకీయంలో ఓడినా గెలిచినా మీతోనే ఉన్నాం మా తండ్రి ఎంపీగా ఢిల్లీ స్థాయి రాజకీయాలను కూడా కెలవాతి నుంచే నడిపడం జరిగింది రాజకీయాలు శాశ్వతం కాదు మనకున్న సంబందాలే శాశ్వతం దాన్ని గుర్తుపెట్టుకోవాలి అని ఆయన అన్నారు కాలచక్రం తిరుగుతూ ఉంటుంది సమయం ఎప్పుడు ఒక్కరికే ఉండదు ఎప్పుడు ఎవరికీ హాని చేయని వారిగా మమ్మల్ని గుర్తించుకోండిఅలా కాదని మేము హాని తల పెడతాం అంటే కచ్చితంగా సమయం వచ్చినప్పుడు సమాధానం సరిగ్గా ఉంటుంది టీడీపీ అధికారంలోకొస్తే వాలంటీర్లను కొనసాగించి 10వేలు ఇవ్వడం జరుగుతుంది వాలంటీర్లను రాజీనామా చేయించి నీచ రాజకీయాల కు వాడుకోవడం సరికాదన్నారు.రాజకీయలకు వాలంటీర్ వ్యవస్థకు ఎటువంటి సంబంధం లేదు సేవా భావంతో పనిచేసే వ్యవస్థ అదిఆ వ్యవస్థను రాజకీయలకు వాడుకొనే నీచ పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది .ఏ వాలంటీర్ భయపడాలసిన పనిలేదని చంద్రబాబు అధికారంలోకొస్తే వారి వేతనం పెరగడంతో పాటు భద్రత కూడా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టీడీపీలో చేరిన చంద్రగిరి కీలక నేత

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, యంగ్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాయునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు భారీ అనుచర వర్గం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతి రూరల్ మండలం,పెరుమాళ్లపల్లెకు చెందిన డాలర్స్ దివాకర్ రెడ్డి గతంలో ప్రజా రాజ్యం పార్టీలో పని చేశారు. ఆ తర్వాత పార్టీలకు దూరంగా ఉంటూ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.నియోజకవర్గంలో అధిక ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో మంచి పట్టున్న నేతగా ఎదిగారు. ఇందులో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రబాబునాయడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా డాలర్స్ దివాకర్ రెడ్డి చేరికతో చంద్రగిరి నియోజక వర్గం లో టీడీపీ మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆయనతో పాటు చంద్రగిరి నియోజకవర్గం కు చెందిన వైసీపీ నేతలు చిన్ని, దుర్వాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ సోదరుడు ఢిల్లీ, బాల శంకర్, చంద్ర, గాదెంకి గురుమూర్తి, ప్రవీణ్ రెడ్డి, మధు, రంజిత రెడ్డి, వెంకటేష్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పులివర్తి నాని ని భారీ మెజారిటీతో గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు నాయుడు కోరారు.

పెద్దపంజాణి మండల ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణ సమీపంలో గురువారం పెద్దపంజాణి మండలం వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు నాయకులు తో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహి ంచారు. గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ కు మండలంలోని మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాం క్షలు తెలియజేశారు అనంతరం మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి మాట్లాడు తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మారుమూల గ్రామాలను ఇప్పుడు చూస్తుంటే రహదారి సౌకర్యాలు కలపన ఆరోగ్య సమస్యలు త్రాగునీటి సమస్యలు తీర్చిన ఘనత మనది అని సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి గడపకు మేలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్ జగన్ గారు నిలిచిపోయారన్నారు మళ్లీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంకటే గౌడను మరియు చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్ప గారిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో చిత్తూరు వైయస్ ఆర్ సీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప గారు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మండల ఎంపీపీ రెడ్డప్ప జడ్పిటిసి సుష్మ కీర్తి మండల వైయస్సార్సీపి కన్వీనర్ బాగా రెడ్డి సి డి సి చైర్మన్ ఓబుల్ రెడ్డి వైసీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు హరినాథ్ కోఆప్షన్ నెంబర్ రహీం తుల్లా శంకరప్ప ఎక్స్ ఎంపిటిసి ప్రసాద్ రెడ్డి ఎంపీటీసీలుసర్పంచులు మండల స్థాయి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలకు అద్భుత ఆదరణ

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ 10 వ వార్డు లో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ బుదవారం ఇంటింటి ప్రచారం చేసారు. ముందుగా ఉమ్మడి కూటమి నాయకులు గాలి భాను ప్రకాష్ కు ఘనంగా స్వాగతం పలికారు. గాలి భాను ప్రకాష్ ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, పుత్తూరు ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రెసిడెంట్ డి జి ధనపాల్,శ్రీనివాసులు, సాయి, మునేంద్ర, క్రిష్ణ చైతన్య, తిరిష్, నవీన్, టౌన్ ప్రెసిడెంట్ జీవరత్నం నాయుడు, ఎన్. ఎన్. ధనపాల్,షణ్ముగరెడ్డి, డి ఎస్ గణేష్, కరుణాకర్, యుగంధర్, అశోక్, ఆనంద్, జనసేన మహేష్, జగదీశ్వర రాజు,నాగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర – గుడ్‌పాల : గుడిపాల మండలం లోని తుమ్మలవారి పల్లి గ్రామములో ఉండు ముస్లిం సోదరులు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలను ఆచరించి, నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆ అల్లా రక్షణ, కరుణ ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనంద, ఐశ్వర్యాలను భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ ఆత్మీయ ముస్లిం లందరికీ పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ముస్లిం సోదరుల జీవితాలలో వెలుగులు సంతోషాలను నింపాలని గుడిపాల టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు చెన్నకేశవ నాయుడు, నాగరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ పయని, పాల్గొన్నారు.

గౌస్ భాష మృతికి సంతాపాన్ని తెలిపిన అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర– పలమనేరు : పలమనేరు పట్టణంలోని కాకాతోపుకు చెందిన ప్రముఖ వ్యాపారి గౌస్ భాష మృతి పట్ల మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన గౌస్ భాష భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాజా పీర్, చాంద్ భాష, హనీఫ్, మాబాషా, నదీమ్ మరియు కుట్టీ, గిరి, నాగరాజు ఉన్నారు.

మండలంలో రంజాన్ వేడుకలు



విశాలాంధ్ర – బుచ్చి నాయుడు కండ్రిగ : మండలంలోని ముస్లిం సోదరులు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్ అల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మసీదులు, ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నీర్పాకోట, పల్లమాల పంచాయితీ పరిధిలోని పల్లమాల కండ్రిగ, కాటూరు, గ్రామాల ముస్లింలు సుమారు 45 రోజులు పాటు ఉపవాసాలు ఉండి రంజాన్ వేడుకలు పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పాకాలలో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర – పాకాల : పాకాల మండలంలో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఒకరినొకరు అలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. రంజాన్ వేడుకల్లో చంద్రగిరి నియోజకవర్గ వైకాపాఅభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరుడు ధ్యానేష్ రెడ్డి పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

గూడూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర – గూడూరు : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గూడూరు పట్టణంలోని దర్గా వీధిలో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. పెద్దల సమాధులను సందర్శించి వారిని గుర్తు చేసుకున్నారు. స్థానిక యువకులు మండుటెండలను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ పంపిణీ చేశారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఈద్గాహ్ కు చేరుకుని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమా ర్ రెండవ పట్టణం కోర్టుసెంటర్లో ఉన్న ఈద్గాహ్‌లో ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీలోనే బీసీ'లకు సముచిత స్థానం

జయహో బీసీ సభలో “పులివర్తి సుధారెడ్డి.

విశాలాంధ్ర – చంద్రగిరి: తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లకు దక్కుతుందని చంద్రగిరి మండలంం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఐతేపల్లి, పనపాకంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైసిపి పాలనలో బీసీలు వెనకబడి పోయారని, బీసీ సంక్షేమానికి ఆనాడు చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, వివిధ కార్పొరేషన్ ల ద్వారా చేయూత అందించారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం అవి అన్నీ అమలు చేయకుండా బీసీలను చిన్న చూపు చూస్తోందన్నారు. బీసీల అభివృద్ధి కోరుకునేది టిడిపి పార్టీ అని అన్నారు.. ఈ రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బీసీలు అందరు ఎకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ కి మద్దతుగా నిలవాలని కోరారు. అంతేకాకుండా బీసీలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు లక్ష మంది బీసీ సోదరులు ఉన్నారని అందరూ కలిసి శ్రమిద్దాం కలిసి పోరాడుదాం అని పులివర్తి నాని పిలుపునిచ్చారు. పిలుపు మేరకు సమాజంలో సగభాగమైన బీసీలను వైకాపా పార్టీ వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీల క్షేమం కోరి గతంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, 30కి పైగా పథకాలను రద్దుచేసి ఆర్థికంగా ఎదగకుండా అణగదొక్కారని ఆరోపించారు. మూడు వందలకు పైగా బీసీ లను చిత్రహింసలకు గురిచేశారు. వయస్సు తారతమ్యం లేకుండా కొందరిని చంపడం జరిగిందని, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల జోలికి రావాలంటేనే భయపడేలా బీసీ రక్షణ చట్టం తెలుగుదేశం పార్టీ తీసుకువస్తుందని తెలిపారు. అలానే బీసీల అభివృద్దే తమ ధ్యేయమని బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతస్థానాలకు తీసుకువెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

అణగారిన వర్గాల
ఆరాధ్యుడు జ్యోతిరావు పూలే
జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్

విశాలాంధ్ర – చిత్తూరు: అణగారిన వర్గాల ఆరాధ్యుడు గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ తెలిపారు. గురువారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి ఆర్ రాజన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే నీ ఆదర్శంగా తీసుకుని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బీసీలకు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. బీసీలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ కె దక్కింది అన్నారు. చిత్తూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ సంఘసంస్కర్త ,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం కోసం పాటుబడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని చెప్పారు. చిత్తూర్ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ కె దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత ,టిడిపి నేతలు కోదండ యాదవ్, సురేంద్ర కుమార్ ,మోహన్ రాజ్, కాజూరు బాలాజీ, బీసీ స్వామి సందీప్ ,శంకర్ బీసీ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

విశాలాంధ్ర–కోట: రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే తెలుగుదేశం, బిజెపి,జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తెనే సాధ్యమని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాసిం.సునీల్ కుమార్ పేర్కొన్నారు.మండల పరిధిలోని తిన్నెలపూడి, తిమ్మనాయుడుపాలెం, వెంకన్నపాలెం పంచాయతీలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనకు ముగింపు పలకాలంటే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి, అభివృద్ధికి టీడీపీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాన్ని తీసుకు రావడం జరిగింది అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దాలి.సర్వోత్తమ్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి,జలీల్ అహ్మద్,సుష్మా రెడ్డి,సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,మాజీ సర్పంచ్ పురిణి శ్రీనివాసులు,తీగల.సురేష్ బాబు,మాజీ ఎంపీటీసీ చెంగల్ రావు,ఎంపీటీసీలు దారా సురేష్, షేక్ షంషుద్దీన్,మారం రెడ్డి.శ్రీధర్ రెడ్డి,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : మే నెల 13వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం పాకాల మండలంలోని ఆదినపల్లె, కే వడ్డేపల్లి గ్రామపంచాయతీలలో ధ్యానేష్ రెడ్డి ఆధ్వర్యంలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఇంటింటికివెళ్లి వైక్షాపా పాలనలో జరిగిన అభివృద్ధి అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.ఆర్ . జయదేవ నాయుడు తోపాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలితరం సాంఘిక ఉద్యమకారుడు మహాత్మా పూలే
టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో వివక్షకు గురవుతున్న నిమ్న వర్గాలకు అండగా నిలిచి, వారి స్వావలంబన కోసం పోరాడిన తొలితరం సాంఘిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలను కులహంకార సమాజం నుండి కాపాడి, వారి పురోభివృద్ధి కోసం సాంఘిక ఉద్యమాలను నడిపిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. రాజకీయంగా, ఇటు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడపటానికి తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సంజాకుల మురళీకృష్ణ, మైనారిటీ విభాగం నాయకులు సయ్యద్ చాంద్ బాషా, షేక్ హబీబ్, షేక్ రియాజ్, షేక్ జిలానీ, బండి అహ్మద్, సయ్యద్ ఆదిల్, షేక్ జఫ్రుల్లా, షేక్ సమద్, 22 వ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు కృష్ణమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

12న ఈవిఎంల రాండమైజేషన్ ప్రక్రియ

గ్రామ, వార్డు స్థాయిలలో ఎలాంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగొద్దు : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి : ఈ నెల 12వ తేదీన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ జరగను న్నదని దీనికి సంబంధించి నియోజకవర్గాలలోని ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్ లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశించారు. గురు వారం ఉదయం ఆర్. ఓ లు, ఏ.ఆర్. ఓ లు, సెక్టోరల్ అధికారులు, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మునిసిపల్ కమిషనర్లతో , క్లెయిమ్ లు, ఎంసి.సి.పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలపై జాయింట్ కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ జరగనున్నదని దీనికి సంబంధించి అన్ని నియోజకవర్గాలలోని ఇంటర్మీడియటరీ స్ట్రాంగ్ రూములు పక్కాగా ఉండాలని అన్నారు. గ్రామ వార్డు స్థాయిలలో ఇంకనూ ఉన్న బ్యానర్లు, పోస్టర్లను ఇతర ఉల్లంఘనలను తొలగించాలని ఎక్కడ కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సంబంధిత బిఎల్వోలు, సెక్టార్ అధికారులు సరి చూసుకోవాలని దీనిని తహశీల్దార్లు పర్యవేక్షించాలని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పెంచల కిషోర్ సంబంధిత ఆర్.ఓ లు, ఏఆర్ఓ లు, తహశీల్దార్లు, ఎం.పి. డి.ఓ లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర – తిరుపతి : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తన క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా పూలే ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. మహాత్మా జ్యోతిబా పూలే సంఘసంస్కర్త, కుల వ్యతిరేక కార్యకర్త, ఆలోచనాపరుడు మరియు రచయిత అని, జ్యోతిబా పూలే విద్య మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి, అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేశారు. 1848లో తన భార్య సావిత్రీబాయి పూలే తో కలిసి పూణేలో బాలికల కోసం పాఠశాల ను ప్రారంభించిన మొదటి వ్యక్తి, ఇది భారతదేశంలో మహిళా విద్యకు విప్లవాత్మక అడుగు అని, ఆడ శిశువుల హత్యలకు వ్యతిరేక ంగా తన గళాన్ని వినిపించారని, సామాజిక న్యాయం కోసం పోరాడిన విజేతగా, అసంఖ్యాక ప్రజలకు ఆశాజన కంగా మరియు సామాజిక సమానత్వం, మహిళా సాధికారత మరియు విద్యను పెంపొందిం చడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని జిల్లా కొనియాడారు. అప్పట్లో నీటి ఎద్దడిని అధిగమించేందుకు, నీటి సంక్షోభం పరిష్కారానికి ఉద్యమాలు చేసిన గొప్ప ఆలోచనాపరుడు జ్యోతిబా పూలే అని అన్నారు. దోపిడీకి గురైన కులాల వ్యక్తులకు సమాన హక్కులు సాధించడం సమాజ లక్ష్యంగా జ్యోతిబా పూలే గారు తన అనుచరులతో కలిసి 'సత్యశోధకుల సంఘం' లేదా 'సత్యశోధక్ సమాజ్' ని స్థాపించి నవ భారతావని నిర్మాణానికి విశేష కృషి చేశారని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు అడ్మిన్ శ్రీ వెంకట్రావు, ఏఆర్ శ్రీ.శ్రీనివాస రావు, డిఎస్పీలు శ్రీ.భాస్కర్ రెడ్డి ఎస్బి, శ్రీ రవీంద్ర రెడ్డి ఏఆర్, శ్రీ రమణయ్య ఏఆర్, ఆర్ఐలు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు

విశాలాంధ్ర– చిత్తూరు: మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా వి.సి.ఆర్ ప్రభుత్వ హై స్కూల్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కే.మణి నాయకత్వంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్ట మొదటిగా మహాత్మా అనే పిలువబడే మహా మనిషి జ్యోతిరావు పూలే అని కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహా పురుషుడు అట్టడుగు వర్గాల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కృషిచేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అన్నారు భారతదేశంలోనే మహిళలు కోసం మొట్టమొదటిగా మహారాష్ట్ర పూణే లో మహిళల అభ్యున్నతి కోసం పాఠశాల పెట్టిన ఘనత జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అనే కొనియాడారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకులు కే మణి, దాసరి చంద్ర, పి రఘు లు పాల్గొని ఘన నివాళులర్పించారు.

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి

– ఏపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్వీఎస్ సుబ్బరాజు

విశాలాంధ్ర – తిరుపతి : నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎనివిఎస్ సుబ్బ రాజు కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిభా పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష, అసమా నతల నిర్మూలనకు పూలే కృషి చేశారని వివరించారు. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా ఆయన గుర్తింపు పొం దారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీ యుల ఆశయాలకు అనుగుణంగా నడుచు కుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు వై. లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, జనరల్ మేనేజర్లు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు, గోపాల కృష్ణ, సురేంద్ర రావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగిస్తున్న

సీపీఐ అభ్యర్థిని గెలిపిద్దాం

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ

విశాలాంధ్ర – తిరుపతి : ఏఐటియుసి హమాలీ వర్కర్స్ యూనియన్ నగర కార్యవర్గ సమావేశం తిరుపతి బైరాగి పట్టణంలో గల గంధమ నేని శివయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి లు మాట్లాడుతూ సాధారణ సాధారణ కార్మికులు స్థాయి నుండి ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని కదిలించే పోరాటాలు సాగించిన ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి బి.మురళిని గెలిపించుకోవడం ద్వారా కార్మిక హక్కులు కాపాడుకుంటామని 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు వచ్చిన నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా దానికి తందాన తానా అంటూ పాట పడుతున్న వైయస్ఆర్ ప్రభుత్వాన్ని బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన పార్టీలను చిత్తుగా ఓడించి కార్మిక నాయకుల్ని గెలిపించుకోవడం ద్వారా కార్మికులకు అండగా కార్మిక చట్టాలకు అండగా ఉంటూ తిరుపతి అభివృద్ధికి దోహదపడే మురళిని గెలిపిం చుకోవడం కోసం ఏఐటీయూసీ ప్రతి కార్యకర్త దిగి పని చేయాలని ఈ సందేశాన్ని తిరుపతి ప్రజానీకానికి వివరించాలని అందుకోసం ఏఐటీయుసి ప్రతి కార్యకర్త పనిచేయాలి అని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర అధ్యక్షులు కే వై రాజా హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు నాయకులు నాగరాజు సెందిల్ చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో పాన్ ఇండియా స్టార్ రాయి ప్రీతీష్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబ అమ్మ అమ్మవార్ల సేవలో పాన్ ఇండియా స్టార్ రాయి ప్రీతీష్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి సీనియర్ జర్నలిస్ట్ కే వేణు యాదవ్, శ్రీకాళహస్తి సూర్య దినపత్రిక వి.సి. వెంకటయ్య, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు వేదాశీర్వాదం , ఆలయాధికారులు స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీ రామచంద్రుడి వైభవం

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ పార్థసారథి, సూపరి ంటెండెంట్ శ్రీ సోమశేఖర్, కంకణభట్టర్ శ్రీ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలపతి, శ్రీ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.